# సంఖ్యా కాండము 24వ అధ్యాయము

## బిలాము  మీదికి దేవుని ఆత్మ

1 ఇశ్రాయేలీయులను దీవించుట యెహోవా దృష్టికి మంచిదని బిలాము తెలిసికొనినప్పుడు అతడు మునుపటివలె శకునముల
చూచుటకు వెళ్లక అరణ్యమువైపు తన ముఖమును త్రిప్పుకొనెను. 2 బిలాము కన్నులెత్తి ఇశ్రాయేలీయులు తమతమ గోత్రముల చొప్పున
దిగియుండుట చూచినప్పుడు దేవుని ఆత్మ అతని మీదికి వచ్చెను 3 గనుక అతడు ఉపమానరీతిగా ఇట్లనెను –బెయోరు కుమారుడైన
బిలాముకు వచ్చిన దేవోక్తి కన్నులు తెరచినవానికి వచ్చినోవోక్తి 4 దేవవాక్కులను వినినవాని వార్త అతడు పరవశుడై కన్నులు తెరచిన
వాడైసర్వశక్తుని దర్శనము పొందెను. 5 యాకోబూ, నీ గుడారములు ఇశ్రాయేలూ, నీ నివాసస్థలములుఎంతో రమ్యమైనవి. 6 వాగులవలె
అవి వ్యాపించియున్నవి నదీతీరమందలి తోటలవలెను యెహోవా నాటిన అగరు చెట్లవలెనునీళ్లయొద్దనున్న దేవదారు వృక్షములవలెను
అవి యున్నవి. 7 నీళ్లు అతని బొక్కెనలనుండి కారును అతని సంతతి బహుజలములయొద్ద నివసించునుఅతని రాజు అగగుకంటె గొప్ప
వాడగునుఅతని రాజ్యము అధికమైనదగును. 8 దేవుడు ఐగుప్తులో నుండి అతని రప్పించెనుగురుపోతు వేగమువంటి వేగము అతనికి
కలదుఅతడు తన శత్రువులైన జనులను భక్షించునువారి యెముకలను విరుచునుతన బాణములతో వారిని గుచ్చును. 9 సింహమువలెను
ఆడు సింహమువలెను అతడు క్రుంగి పండుకొనెనుఅతనిని లేపువాడెవడు?నిన్ను దీవించువాడు దీవింపబడునునిన్ను శపించువాడు శపింప
బడును.

**Numbers 24** : ***Balaam, leaving divinations, prophesies the happiness of Israel. (1-9)*** 24:1
And when Balaam saw that it pleased the LORD to bless Israel, he went not, as at other times, to seek for enchantments, but he
set his face toward the wilderness. 24:2 And Balaam lifted up his eyes, and he saw Israel abiding *in his tents* according to their
tribes; and the spirit of God came upon him. 24:3 And he took up his parable, and said, Balaam the son of Beor hath said, and the
man whose eyes are open hath said: 24:4 He hath said, which heard the words of God, which saw the vision of the Almighty,
falling *into a trance,* but having his eyes open: 24:5 How goodly are thy tents, O Jacob, *and* thy tabernacles, O Israel! 24:6 As the
valleys are they spread forth, as gardens by the river's side, as the trees of lign aloes which the LORD hath planted, *and* as cedar
trees beside the waters. 24:7 He shall pour the water out of his buckets, and his seed *shall be* in many waters, and his king shall
be higher than Agag, and his kingdom shall be exalted. 24:8 God brought him forth out of Egypt; he hath as it were the strength
of an unicorn: he shall eat up the nations his enemies, and shall break their bones, and pierce *them* through with his arrows. 24:9
He couched, he lay down as a lion, and as a great lion: who shall stir him up? Blessed *is* he that blesseth thee, and cursed is he
that curseth thee.

## బిలాముమీద బాలాకు కోపము

10 అప్పుడు బాలాకు కోపము బిలాముమీద మండెను గనుక అతడు తన చేతులు చరుచుకొని బిలాముతో – నా శత్రువులను
శపించుటకు నిన్ను పిలిపించితిని కాని నీవు ఈ ముమ్మారు వారిని పూర్తిగా దీవించితివి. కాబట్టి నీవు ఇప్పుడు నీ చోటికి వేగముగా
వెళ్లుము. 11 నేను నిన్ను మిక్కిలి ఘనపరచెదనని చెప్పితినిగాని యెహోవా నీవు ఘనత పొందకుండ ఆటంకపరచెననెను. 12 అందుకు
బిలాము బాలాకుతో – బాలాకు తన ఇంటెడు వెండి బంగారములను నాకిచ్చినను నా యిష్టము చొప్పున మేలైనను కీడైనను చేయుటకు
యెహోవా సెలవిచ్చిన మాటను మీరలేను. 13 యెహోవా యేమి సెలవిచ్చునో అదే పలికెదనని నీవు నాయొద్దకు పంపిన నీ దూతలతో
నేను చెప్పలేదా? 14 చిత్తగించుము; నేను నా జనులయొద్దకు వెళ్లుచున్నాను. అయితే కడపటి దినములలో ఈ జనులు నీ జనులకేమి
చేయుదురో అది నీకు విశదపరచెదను రమ్మని చెప్పి

***Balak dismisses Balaam in anger.*** 24:10 And Balak's anger was kindled against Balaam, and he smote his hands
together: and Balak said unto Balaam, I called thee to curse mine enemies, and, behold, thou hast altogether blessed *them* these
three times. 24:11 Therefore now flee thou to thy place: I thought to promote thee unto great honour; but, lo, the LORD hath kept
thee back from honour. 24:12 And Balaam said unto Balak, Spake I not also to thy messengers which thou sentest unto me,
saying, 24:13 If Balak would give me his house full of silver and gold, I cannot go beyond the commandment of the LORD, to do
*either* good or bad of mine own mind; *but* what the LORD saith, that will I speak? 24:14 And now, behold, I go unto my people:
come *therefore, and* I will advertise thee what this people shall do to thy people in the latter days.

## బిలాము నాలుగవ వర్తమానము

15 ఉపమానరీతిగా ఇట్లనెను - బెయోరు కుమారుడైన బిలాముకు వచ్చిన దేవోక్తికన్నులు తెరచినవానికి వచ్చిన దేవోక్తి
16 దేవవాక్కులను వినిన వాని వార్తమహోన్నతుని విద్య నెరిగినవాని వార్తఅతడు పరవశుడై కన్నులు తెరచినవాడైసర్వశక్తుని దర్శనము
పొందెను. 17 ఆయనను చూచుచున్నాను గానిప్రస్తుతము నున్నట్టుకాదుఆయనను చూచుచున్నాను గానిసమీపమున నున్నట్టుకాదు
నక్షత్రము యాకోబులో ఉదయించునురాజదండము ఇశ్రాయేలులో నుండి లేచునుఅది మోయాబు ప్రాంతములను కొట్టును కలహవీరుల
నందరిని నాశనము చేయును18 ఎదోమును శేయీరును ఇశ్రాయేలుకు శత్రువులువారు స్వాధీనపరచబడుదురుఇశ్రాయేలు పరాక్రమ
మొందును. 19 యాకోబు సంతానమున యేలిక పుట్టునుఅతడు పట్టణములోని శేషమును నశింపజేయును.

## బిలాము ఐదవ వర్తమానము

20 మరియు అతడు అమాలేకీయులవైపు చూచి ఉపమానరీతిగా ఇట్లనెను - అమాలేకు అన్యజనములకు మొదలువాని అంతము
నిత్యనాశనమే.

## బిలాము ఆరవ వర్తమానము

21 మరియు అతడు కేనీయులవైపు చూచి ఉపమానరీతిగా ఇట్లనెను -నీ నివాసస్థలము దుర్గమమైనది. 22 నీ గూడు కొండమీద
కట్టబడియున్నది. అష్షూరు నిన్ను చెరగా పట్టువరకు కయీను నశించునా?

## బిలాము ఏడవ వర్తమానము

23 మరియు అతడు ఉపమానరీతిగా -అయ్యోదేవుడు ఇట్లు చేయునప్పుడు ఎవడు బ్రదుకును? 24కిత్తీము తీరమునుండి ఓడలు
వచ్చును. అవి అష్షూరును ఏబెరును బాధించును. కిత్తీయులు కూడ నిత్యనాశనము పొందురనెను. 25 అంతట బిలాములేచి తన
చోటికి తిరిగి వెళ్లెను; బాలాకును తన త్రోవను వెళ్లెను.

***Balaam's prophecies.*** 24:15 And he took up his parable, and said, Balaam the son of Beor hath said, and the man whose eyes are open hath said: 24:16 He hath said, which heard the words of God, and knew the knowledge of the most High, *which* saw the vision of the Almighty, falling *into a trance,* but having his eyes open: 24:17 I shall see him, but not now: I shall behold him, but not nigh: there shall come a Star out of Jacob, and a Sceptre shall rise out of Israel, and shall smite the corners of Moab, and destroy all the children of Sheth. 24:18 And Edom shall be a possession, Seir also shall be a possession for his enemies; and Israel shall do valiantly. 24:19 Out of Jacob shall come he that shall have dominion, and shall destroy him that remaineth of the city. 24:20 And when he looked on Amalek, he took up his parable, and said, Amalek *was* the first of the nations; but his latter end *shall be* that he perish for ever. 24:21 And he looked on the Kenites, and took up his parable, and said, Strong is thy dwellingplace, and thou puttest thy nest in a rock. 24:22 Nevertheless the Kenite shall be wasted, until Asshur shall carry thee away captive. 24:23 And he took up his parable, and said, Alas, who shall live when God doeth this! 24:24 And ships *shall come* from the coast of Chittim, and shall afflict Asshur, and shall afflict Eber, and he also shall perish for ever. 24:25 And Balaam rose up, and went and returned to his place: and Balak also went his way.